PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 108 | 30 గురువారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- వాడీవేడీ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో ఆమోదం
- విపక్షాల సవరణలను తిరస్కరించిన ప్రభుత్వం
- పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదన్న జితేంద్ర సింగ్
- బిల్లు ఆమోదంతో లోక్‌సభ నేటికి వాయిదాద

**న్యూఢిల్లీ,జూలై29,ప్రజా సీమ**

వాడీవేడీ చర్చలు..విమర్శలు ప్రతివిమర్శలు, ఆక్షేపణల మధ్య పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. చర్చల అనంతరం బిల్లును మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. బిల్లులో మార్పులు చేయాలంటూ విపక్షాలు ప్రతిపాదించిన సవరణలను ప్రభుత్వం తిరస్కరించింది. పశ్నపత్రాల లీకేజీ, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ బిల్లులో నిబంధనలు పొందుపరిచారు. దేశవ్యాప్తంగా పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, అభ్యర్థుల ప్రయోజనాల ను కాపాడడమే బిల్లు లక్ష్యమని ప్రభుత్వం తెలిపింది. ఈ యాంటీ పేపర్ లీక్ బిల్లు ఆమోదం అనంతరం లోక్‌సభ సమావేశాలను స్పీకర్ ఓం బిర్లా గురువారానికి వాయిదా వేశారు. కాగా పేపర్ లీక్ కేసుల్లో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా ఈ బిల్లును రూపొందించారు. ఇదివరకు 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.10లక్షల వరకు జరిమానా ఉండేది.

...మిగతా 2 లో...

## వందేమాతరం బిల్లుకు రాజ్యసభ ఆమోదం

- అధికార పార్టీ తీరుకు నిరసనగా విపక్షాల వాకౌట్

**న్యూఢిల్లీ,జూలై29,ప్రజా సీమ :**

జాతీయ గేయం వందేమాతరంపై బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ ఈ నెల 24న ప్రవేశపెట్టారు. వందేమాతరాన్ని అవమానించినా, ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా నేరంగా పరిగణించేలా చట్టం చేయనున్నారు. వందేమాతరం బిల్లులో భాగంగా ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్-1971లో సవరణలు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. ప్రస్తుతం జాతీయ గీతమైన జనగణమనకు ఉన్న చట్టపరమైన రక్షణను వందేమాతరానికీ వర్తింపజేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బిల్లుపై సభలో చర్చ ప్రారంభం కాగానే ప్రతిపక్ష నేతలు భారీ ఎత్తున నినాదాలు చేశారు.

...మిగతా 2 లో...

## పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ...

- రాహుల్ ఈడియట్ పదంపై సభలో గందరగోళం
- తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికార పార్టీ ఎంపిలు
- ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదు... భావ వ్యక్తీకరణ
- పేపర్ లీక్‌పై బిజెపి ఎంపిల పిల్లలనే అడగండి చెబుతారు
- యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చలు రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,జూలై29,ప్రజా సీమ :**

లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. విద్యార్థుల ఆందోళనపై లోక్‌సభలో ప్రసంగించిన ఆయన.. ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సమయంలో ఆయన ఉపయోగించిన ఓ పదంపై తీవ్ర దుమారం రేగింది. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు పబ్లిక్ ఎగ్జామినేషన్స్‌లో అక్రమాల నిరోధానికి చట్టాన్ని సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై లోక్‌సభలో బుధవారం కూడా వాడీవేడి చర్చ కొనసాగించింది. ఈ చర్చలో భాగంగా రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. విద్యార్థుల ఆందోళన విషయంలో కేంద్రం తీరుపై విమర్శలు గుప్పించారు. యువత ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారు.

...మిగతా 2 లో...

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు...

- వారి హయాంలోనే కట్టడం..కూలడం చూశాం
- దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు
- ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,జూలై29,ప్రజా సీమ :**



కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...



## ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

- మానవ, ఏనుగు సంఘర్షణలకు శాస్త్రీయ పరిష్కారంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్
- ఆధునిక సాంకేతికతతో మన్యంలో అటవీ ఏనుగుల సమస్యకు పరిష్కారం
- రైతుల పంటలు, ప్రజల ప్రాణాలకు రక్షణకు కీలక ముందడుగు
- గుచ్చిమి కుంకీ ఏనుగుల శిబిరాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్

**అమరావతి, జులై 29 ,ప్రజా సీమ :**

ప్రకృతి మనకు చెందినది కాదు... మనమే ప్రకృతికి చెందినవాళ్లం. అందుకే ప్రకృతితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉన్నప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుంది. ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణపైనా ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అదే దృక్పథంతో మానవ, ఏనుగు సంఘర్షణలను తగ్గించడానికి గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామ'ని ఉపముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం గుచ్చిమిలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు.

...మిగతా 2 లో...

## నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

- అందులో చేరిన వారంతా నేర చరితులే
- సాక్ష్యాలను తారుమారు చేసిన వ్యక్తికి పరామర్శలా
- ఏం మెజేస్ ఇద్దామని పరామర్శలకు వెళతారు
- జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



**అమరావతి,జూలై29,ప్రజా సీమ :**

వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కానీ వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ అధినేత ఉన్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన మండిపడ్డారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై వారు చర్చించారు. శ్రీకాకుళం జైలులో ఉన్న వైసీపీ నేత, మాజీ మంత్రి సిదిరి అప్పలరాజును గురువారం మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించనున్నారనే విషయాన్ని సీఎం దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు.

...మిగతా 2 లో...

## రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

నెగిటివ్ స్టేట్‌మెంట్లతో -:

మంత్రి అచ్చైన్నాయుడు-



**అమరావతి, జులై 29,ప్రజా సీమ :**

మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయ కుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.

...మిగతా 2 లో...

## మంగినపూడి బీచ్ రోడ్డుకు అనుమతించండి

- కేంద్రమంత్రి గడ్కరీని కోరిన మంత్రి కొల్లు రవీంద్ర

**న్యూఢిల్లీ,జూలై29,ప్రజా సీమ :**



బందరు పోర్టు నుంచి మంగినపూడి బీచ్ మీదుగా రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఏపీ మంత్రి కయ్యించిన విషయాల గురించి విమంత్రి సూచించారు. ప్రతిపాదిత రోడ్డు ప్రభుత్వ భూముల గుండా వెళు_న్నందున భూసేకరణ సమస్య లేదని తెలిపారు.

...మిగతా 2 లో...

## అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

“క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్” ప్రాంతంలో గుర్తించిన కొత్త వృక్ష జాతి



ప్రజాసీమ

# ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

అడవి ఏనుగుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించడం, ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను రక్షించడం, దశాబ్దాల నుంచి ఉన్న మానవ?ఏనుగు సంఘర్షణను నివారించడమే లక్ష్యంగా ఈ శిబిరం పని చేయనుంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల్లోకి ప్రవేశించడం, రైతుల పంటలను ధ్వంసం చేయడం, ప్రజలు రాత్రివేళ భయాందోళనల మధ్య జీవించడం వంటి సమస్యలు పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నప్పుడు పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, కొంత మంది స్థానిక ప్రజలు సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ బాధ్యతగా భావించి గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేశాం. ఉత్తరాంధ్రలో మానవ, ఏనుగు సంఘర్షణల నివారణలో ఈ కేంద్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

గతంలో పలమనేరు ప్రాంతంలో చేపట్టిన క్లిష్టమైన ఆపరేషన్లలో కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యుతో పాటు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థంగా పని చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా మానవ?ఏనుగు సంఘర్షణల కారణంగా సంభవించే మరణాలను 70 శాతానికి పైగా తగ్గించడంతోపాటు, పంట నష్టాలను కూడా గణనీయంగా తగ్గించగలిగారు. అదే విజయాన్ని ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మనుషులు, ఏనుగులు మధ్య సామరస్య సహజీవనానికి వేదికగా ఈ గుచ్చిమి ఏనుగుల క్యాంప్ నిలవాలనే ఆశతో దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నాను. కర్ణాటక ప్రజలు, ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలుపార్వతీపురం జిల్లాలో ఈ రోజు మనం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామంటే దానికి ప్రధాన కారణం కర్ణాటక ప్రభుత్వం, అక్కడి ప్రజలు అందించిన సహకారం. మన విజ్ఞప్తిని గౌరవించి, ఎంతో ఆప్యాయతతో నాలుగు కుంకి ఏనుగులను మన రాష్ట్రానికి పంపించడం వారి గొప్ప మనసుకు, స్నేహభావానికి నిదర్శనం. ఏనుగులను ఇవ్వడం అనేది సంపద ఇచ్చినట్లు అక్కడ ప్రజలు భావిస్తారు. అయినా తెలుగు ప్రజల రక్షణ కోసం ప్రేమతో కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించిన కర్ణాటక ప్రభుత్వం, ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి డి కె శివకుమార్ కి, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకి, అప్పటి అటవీశాఖ మంత్రి, ప్రస్తుత పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి సహకారం, స్నేహభావం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత పెంచాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, శాసన సభ విప్ తోయక జగదీశ్వరి, అటవీ పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ ఎన్. నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ నందిని సలారియా, విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐ.కె.వి.రాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా అటవీ అధికారి ప్రసూన పాల్గొన్నారు.

# పేపర్ లీక్ నిరోధక బిల్లుపై వాడీవేడీ చర్చ...

మొదటిపేజీ తరువాయి

వారి సెంటిమెంట్‌ను అన్ని పార్టీలు గౌరవించాయి. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో ఉన్న విద్యార్థులు పేపర్ లీక్ వంటి ఘటనలతో ఆందోళనకు గురయ్యారు. తీవ్ర వేదన తర్వాతే దిల్లీ వేదికగా నిరసనలు చేపట్టారు. శాంతియుత నిరసన చేస్తున్న వారిని రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారు. ఆందోళన చేసిన వారితో నేను మాట్లాడాను. వారు చెప్పిన మాటలు నన్ను కదిలించాయి. మూర్ఖులు ఎవరి మాటలు వినరని విద్యార్థులు నాతో చెప్పారు. ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని బాధపడ్డారని రాహుల్ వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ ప్రసంగంపై భాజపా ఎంపీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో అభ్యంతరకర మాటలు మాట్లాడుతున్నారని, విద్యార్థుల పేరు చెప్పి ఎంపీలను అవమానిస్తున్నారని మండిపడ్డారు. వాటిని రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో కేంద్రం, విపక్ష నేత మధ్య ఒకింత వాగ్వాదం నెలకొంది. దీంతో స్పీకర్ దాన్ని తొలగించారు. చదువు అనేది ప్రస్తుతం ఖరీదైన వ్యాపారంగా మారింది. విద్యార్థుల కోసం నేడు తల్లిదండ్రులు లక్షలు ఖర్చుపెడుతు న్నారు. కానీ, విద్యావ్యవస్థ క్రూరంగా మారింది. ప్రైవేటీకరణ విచ్చలవిడిగా జరుగుతోంది. ఇక, ఈ వ్యవస్థ నడిపిస్తోంది ఆర్ఎస్ఎస్. ధర్మేంద్ర ప్రధాన్ కేవలం సింబల్ మాత్రమే. విద్యార్థులకు అసలైన శత్రువు ఈ సంస్థే. ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లకే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటోంది. ఆఖరికీ వర్సిటీల్లోనూ ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వాళ్లనే వీసీలుగా నియమించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను కూడా అధికార సభ్యులు తీవ్రంగా ఖండించారు. అనంతరం విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించారు. ఆందోళనకారులను అణచివేయాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారని ఆరోపించారు. సభకు రావడానికి హోంమంత్రికి ధైర్యం లేదంటూ విమర్శించారు. దీంతో సభలో మరోసారి గందరగోళం నెలకొంది. రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలు ఎలా చేస్తున్నారు? అమిత్ షా పేరును ప్రస్తావించేందుకు ఆయన వద్ద ఏం ఆధారాలున్నాయి? రాహుల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రికి క్షమాపణలు చెప్పాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. ఇ కపోతే పేపర్ లీక్‌పై ఏం జరిగిందో తెలుసుకోవాలంటే బీజేపీ నేతలు, వారి పిల్లలను అడగాలంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీ వీధుల్లో జరిగింది నిరసన కాదని.. భావ వ్యక్తీకరణ అని పేర్కొన్నారు. విద్యార్థులు శాంతియుతంగా ఆందోళన చేశారని తెలిపారు. విద్యార్థుల ఆందోళనను దేశ ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు గౌరవించాలని రాహుల్ పిలుపునిచ్చారు. తీవ్ర వేదన తర్వాతే విద్యార్థులు ఆందోళన చేశారని.. కానీ వారి నిరసనను కేంద్రం అర్థం చేసుకోలేదని విమర్శించారు. కేంద్రం మూర్ఖంగా వ్యవహరించిందన్నారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను రెచ్చగొట్టేలా పోలీసులు ప్రవర్తించారని మండిపడ్డారు. మూర్ఖులు ఎవరి మాటలు వినరని.. ప్రభుత్వంలో ఉన్నవారు తమ ఆవేదనను పట్టించుకోరని విద్యార్థులు చెప్పారన్నారు. వారి ఆవేదనను పట్టించుకోలేదనే విద్యార్థులు రోడ్లపైకి వచ్చారని వివరించారు. విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, హింసించారని మండిపడ్డారు. పేపర్ లీక్ వార్తతో విద్యార్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారని.. వారి ఆవేదనను అర్థం చేసుకున్నందునే వారి పక్షాన మాట్లాడుతునట్లు రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగాన్ని బీజేపీ ఎంపీలు అడ్డుకున్నారు. ఇడియట్స్ అనే పదాన్ని రాహుల్ వాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహించారు. రాహుల్ తన భాషను మార్చుకోవాలని కిరణ్ రిజిజు అన్నారు. విద్యార్థుల పేరుతో అన్‌పార్లమెంటరీ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. దీంతో ప్రతిపక్ష నేత వ్యాఖ్యలను స్పీకర్ రికార్డుల నుంచి తొలగించారు. బీజేపీ ఎంపీల వ్యాఖ్యలపై రాహుల్ మాట్లాడుతూ.. 'నేను ఎంపీలను విమర్శించలేదు. బీజేపీ ఎంపీలు కావాలనే నా ప్రసంగాన్ని అడ్డుకుంటున్నారు. సభలో కేవలం బీజేపీ ఎంపీలే మాట్లాడాలనడం సరికాదు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

అదే వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5–10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది. విపక్షాలు పలు సవరణలు కోరినప్పటికీ.. అవి వీగిపోయాయి. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఈ బిల్లుపై చర్చలో భాగంగా ఆయా పార్టీల సభ్యులు మాట్లాడిన అనంతరం.. చివరగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటరీ వ్యవహారాలపై రాహుల్‌కు అవగాహన లేదని, ప్రభుత్వం ఎలా నడుస్తుందో ఆయనకు తెలియదని మండిపడ్డారు. 2024లో యాంటీ పేపర్ లీక్ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకైన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని, అనుభవాల నుంచి నేర్చుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనడానికి పేపర్ లీక్ నిరోధక సవరణ బిల్లు నిదర్శనమన్నారు. యాంటీ–పేపర్ లీక్ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. చర్చ మధ్యలో సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ.. అసలు విషయం నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నార న్నారు. విద్యార్థుల సంక్షేమం, భద్రత కోసమే ఈ బిల్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. పరీక్షా విధానంపై ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలని ప్రతిపక్షాలను కోరారు. సభలో మాట్లాడేటప్పుడు సభ్యతతో కూడిన భాషను ఉపయోగించాలని సూచించారు. రాహుల్, ప్రియాంక, అఖిలేశ్, గొగోయ్ తదితరులు బిల్లుపై మాట్లాడారు.

## కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు

# సిగ్గుచేటు...

మొదటిపేజీ తరువాయి

ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఫ్రీ ఎ÷–లోగా ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు.హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.

# మంగినపూడి బీచ్ రోడ్డుకు అనుమతించండి

మొదటిపేజీ తరువాయి

ఈ రోడ్డు పూర్తి అయితే జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా మారుతుందని చెప్పుకొచ్చారు. పోర్ట్ ద్వారా ఎగుమతి, దిగుమతి, కంటైనర్ ట్రాఫిక్ ఊపందుకుంటుందని వెల్లడించారు. మచిలీపట్నం ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్లు, లాజిస్టిక్స్ పార్కులు, క్లస్టర్‌లకు సానుకూలంగా మారుతుందని మంత్రి వివరించారు. మంగినపూడి బీచ్‌కు రోడ్డు సదుపాయం పెరిగితే పర్యాటకాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. మచిలీపట్నం నుంచి బంటుమిల్లి వరకు 20 కిలోమీటర్ల రోడ్డుకు ఆమోదం తెలపాలని విన్నవించారు. ఈ రోడ్డు పూర్తయితే పోర్టు, పారిశ్రామిక, పర్యాటక, లాజిస్టిక్స్ అభివృద్ధికి ప్రయోజనమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు.పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకున్నది తెదేపా, కూటమి ప్రభుత్వాలేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 2014–15లో తొలిసారిగా ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 చొప్పున ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తించి గతంలో హెచ్‌డీ బర్లీ పొగాకును 25 మిలియన్ కేజీల మేర రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి తెలిపారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.ప్రస్తుతం అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, మరోవైపు పొగాకు వ్యాపారులు, కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకృతమైందని చెప్పారు.ఎన్ని ఆర్థికపరమైన ఒత్తిళ్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రాన్ని ఒప్పించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పొగాకు రైతులకు కేజీకి రూ.20 చొప్పున సాయం అందించేలా చర్యలు చేపట్టాం. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశాం. అతి కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి టొబాకో బోర్డు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ రైతుల సమస్యలను సమీక్షిస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే రైతులకు రూ.188 కోట్ల సాయం అందించే స్థాయికి చేరుకున్నామని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటుంటే జగన్‌మోహన్ రెడ్డికి ఇవేవీ కనిపించడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. నెగిటివ్ స్టేట్‌మెంట్ల ద్వారా మార్కెట్‌ను ప్రభావితం చేసి, రైతుల్లో ఆందోళన పెంచేలా వ్యవహరించడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని అన్నారు. తన వ్యాఖ్యల వల్ల రైతులు మరింత డిస్ట్రెస్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని, కనీసం ఆ విషయమైనా జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని సూచించారు.రైతులకు మంచి చేసే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని, అంతే తప్ప రైతులను మరింత ముంచేలా నెగిటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయాలి.. రైతులను మరింత నష్టాల్లోకి నెట్టేలా చేసే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలి అని మంత్రి సూచించారు.

# నేరచరిత్ర గొడ్డలి పార్టీ నేతది

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఆయన స్పందించారు. వ్యవస్థల నిర్మాణం చేసే వాళ్లు చట్టాలను గౌరవిస్తూ వాటికి లోబడి నడుచుకుంటారని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కానీ గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదన్నారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలి చేద్దామనుకున్న వారిని పరామర్శించడం ద్వారా సమాజానికి ఏం మెసేజ్ ఇస్తారంటూ వైసీపీ అధినేత తీరును ఎండగట్టారు. గతంలో కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం అతడిని ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదని అన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింసా ప్రవృత్తి ఆ పార్టీదని ఆయన అభివర్ణించారు. నేరాల నియంత్రణకు 2014–19 మధ్య రాష్ట్రవ్యాప్తంగా 15 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. అయితే 2019–24 మధ్య వాటికి మెయింటైనెన్స్ లేకపోవడంతో అవి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే.. వాటన్నింటినీ పునరుద్ధరించటంతో నేరస్తుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామని వివరించారు. రోడ్డు ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ చనిపోతే.. దానిని హత్యగా చిత్రీకరించి రాజకీయంగా ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సీసీ టీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోక ముడిచారంటూ ఆ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి.. దానిని ఎదుటి వారిపై రుద్దాలని చూస్తారని వ్యాఖ్యానించారు. ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్తుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారు. అలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించడమే గొడ్డలి పార్టీ పనిగా పెట్టుకుంది' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# అరుదైన వృక్ష జాతి మొక్కకు నామకరణం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జులై 29 ,ప్రజా సీమ :**

తిరుపతి జిల్లా పరిధిలోని తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి చెందిన మొక్కకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు పెట్టారు. ఉబ్బలమడుగు జలపాతానికి సమీపంలోని కంబకం కొండల ప్రాంతం ఈ మొక్కకు సహజ ఆవాసంగా ఉండటంతో, ఆ ప్రాంత పర్యావరణ ప్రాధాన్యాన్ని ప్రతిబింబించేలా ఈ పేరును ఖరారు చేశారు. అద్భుతమైన సుగంధ పరిమళాలను వెదజల్లే ఆకులు కలిగిన ఈ మొక్క ప్రత్యేకతలు పవన్ కళ్యాణ్ ని ఆకట్టుకున్నాయి. ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా సహచరులతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర పరిశోధనల సందర్భంగా ఈ కొత్త జాతి మొక్కను గుర్తించారు. శాస్త్రీయ పరిశీలనల్లో, సమీప సంబంధిత జాతి అయిన క్రోటన్ అరోమాటికస్ తో పోలిస్తే ఈ మొక్క ప్రత్యేకమైన నిర్మాణం, పునరుత్పత్తి లక్షణాలను కలిగి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల అపార జీవ వైవిధ్య సంపదను ప్రతిబింబించడమే కాకుండా, ఆ ప్రాంతంలో మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనల ఆవశ్యకతను చాటింది.

# ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేయండి.

## రీజినల్ డైరెక్టర్ నాగరాజు

**ప్రొద్దుటూరు జూలై 29 ప్రజా సీమ:**

ప్రజల ఆకాంక్ష మేరకు సంతృప్తికర స్థాయిలో నిబంధనలు ప్రకారం విధులు నిర్వహించాలని రీజినల్ డైరెక్టర్ ఒ అర్బన్ డెవలప్మెంట్ అప్పల్లెట్ డైరెక్టర్ గుజ్జుల నాగరాజు ప్రొద్దుటూరు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ కు సూచించారు. అనంతపురం ఆర్.జే.డి కార్యాలయంలో డైరెక్టర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసిన కమీషనర్ శ్రీనివాస విశ్వనాధ్ ను ఉద్దేశించి కమీషనర్ కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆర్.జే.డి మాట్లాడుతూ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా సకాలంలో సిబ్బంది కార్యాలయం విధులకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. వార్డు సచివాలయాలు సందర్శించి సచివాలయం సిబ్బంది పనితనాన్ని మెరుగుపర్చి ప్రజలకు సత్వర సేవలు అందేలా చూడాలని అన్నారు. మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న పెట్రోల్ బంకు నిర్వహణలో అక్రమాలు జరిగి కోటి రూపాయలు పైబడి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని, సంబంధతి భాద్యులు నుంచి వీలైనంత త్వరగా రికవరీ చేయించాలని ఆర్.జే.డి కమీషనరుకు సూచించారు. త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వాహణకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల, ప్రభుత్వం నుంచి మన్ననలు పొందాలని సూచించారు. కమీషనర్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఉన్నారు.



# ముద్దనూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎలినినో ప్రభావం ను తట్టుకునే ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి**

**రైతులకు కావాల్సిన యూరియా మరియు డిఎపి ఎరువులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.**

**ముద్దనూరు జూలై 29 ప్రజా సీమ:**

మండల కేంద్రము అయిన ముద్దనూరులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎడిఏ కె రామమోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి అన్నారు. ప్రధానమంత్రి పసల్ భీమాను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ది పొందాలి అంటే పంట నమోదు తప్పనిసరి అన్నారు. సాగు చేసిన పంటలకు కావాల్సిన యూరియా మరియు డిఎపి ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రలో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు పి.కన్నా, రైతులు పాల్గొన్నారు.




# మట్టిమసీద్ వీధిలో ఇంటింటికీ తెలుగుదేశం

**ప్రొద్దుటూరు జూలై 29 ప్రజా సీమ:**

శాసన సభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి, టీడీపీ యువ నాయకులు నంద్యాల కొండా రెడ్డి ఆదేశముతో 25వ వార్డు లోని మట్టి మసీదు వీధిలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ 25 వ వార్డు ఇన్చార్జి నూరి కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో నమ్మకం, అభివృద్ధి, సంక్షేమము గురించి వార్డు లోని ప్రజలకు తెలియ పరుస్తూ, చైతన్య పర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి హర్ష, ఇస్మాయిల్, నాగరాజు, మౌలా, మహబూబ్ బాషా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర టెన్నిస్ క్రికెట్ జట్టు ఎంపికలు

**సిద్దవటం ప్రజా సీమ**

ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో సెప్టెంబర్‌లో జరగనున్న జాతీయ స్థాయి టెన్నిస్ క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు ఎంపికలు ఆగస్టు 2న కడపలోని పీఎఫ్ కార్యాలయం సమీపంలోని ఆర్ఎస్ఆర్ క్రికెట్ అకాడమీలో నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ క్రికెట్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ లీల తెలిపారు. బాలుర అండర్-15, అండర్-19 విభాగాలతో పాటు సీనియర్ బాలికల విభాగానికి ఎంపికలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి గల క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 9398635927 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానం వైపు నడిపించే మార్గదర్శకుడు గురువు






పీఠాధిపతి - డాక్టర్ ఉమర్ ఆలీషా

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )పిఠాపురం**

శిష్యుడి లోని అజ్ఞానం అనే చీకటిని తొలగించి అతడిని జ్ఞానం అనే వెలుగువైపు నడిపించే మార్గదర్శకుడు గురువు అని, గురువు కేవలం సమాచారం అందించడమే కాకుండా జీవన సత్యాన్ని అర్థం చేసుకునే దారిని చూపుతాడని శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నవమ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారినందు గలపీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేసారు. "సముద్రంలో ఉన్న అలలు వేర్వేరుగా కనిపించినా, అవన్నీ నీరే అయినట్లుగా మనుషులు వేర్వేరుగా కనిపించినా, వారి అసలు స్వరూపం ఒకే పరబ్రహ్మ చైతన్యమని పేర్కొన్నారు. నీవు మరియు పరమాత్మ వేర్వేరు కాదు ఇద్దరూ ఒకటే"... ఆ పరబ్రహ్మ స్వరూపుడివి నీవే అనే విషయాన్ని గురువు శిష్యుడికి ప్రభోదిస్తాడని దీనినే ఆధ్యాత్మిక పరిభాషలో తత్వమసి అంటారని తెలిపారు. జీవాత్మ, పరమాత్మల ఏకత్వాన్ని తత్వమసి అనే ఈ వాక్యం తెలియజేస్తుందని ఆలీషా వెల్లడించారు. మానవుడు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడంతో పాటుగా సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా పాలుపంచుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చైతన్యమే సామాజిక చైతన్యానికి బీజం వేస్తుందనితెలిపారు. సామాజిక నేత్రం, ఆధ్యాత్మిక నేత్రాలను వృద్ధిచేసుకుంటే తాను కోరుకునే ముక్తికి మార్గం సుగమ మౌతుందని అన్నారు. ధ్యాన, జ్ఞాన, మంత్ర సాధనలతో కూడిన త్రయీ సాధనను అవలంబించడం ద్వారా మానవుడు తనలోని అరిషడ్వర్గాల ప్రభావాన్ని స్థాయి చేసుకోగలుగుతాడని తెలిపారు. మనస్సును, శరీరాన్ని ఏకీకృతం చేసే శక్తిని ధ్యాన సాధన కల్పిస్తుందని అన్నారు. ఆత్మ పరమాత్మగా పరిణామంచెందే విధానాన్ని ఈ ధ్యానశక్తి చూపుతుందని తెలిపారు. మానవునిలో ధ్యాత్మిక జీవన తత్త్వము ఏర్పడాలంటే జ్ఞానాన్ని ప్రసాదించే సద్గురువుల విశిష్ఠత సమాజంలో విస్తరింపబడాలని అన్నారు. తదుపరి డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులు సభలో చేసిన అఖండ శంఖారావం సభను రంజింపచేసింది. గురు పౌర్ణమిని పురస్కరించుకొని పీఠం సభ్యులు పీఠాధిపతి ఉమర్ ఆలీషాకు పాదపూజ నిర్వహించారు. అనంతరం అహ్మద్ ఆలీషా, గీతావధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు, ఎన్ ఆర్ ఐ, కాకర్లపూడి ఉమా తపస్వి గురువు యొక్క విశిష్టతను తెలుపుతూ సభలో చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు సభికులను ఆకట్టుకున్నాయి. తదుపరి పక్షుల ఆహారం కొరకు తయారు చేసిన ధాన్యపు కుచ్చులను అలాగే తీవ్ర అనారోగ్యంతో ఆర్ధికంగా ఇబ్బందిపడుతున్న పీఠం సభ్యునికి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా 10 వేల రూపాయలను ఆర్ధిక సహారంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సభలో అందజేశారు. పీఠం సభ్యురాలు ఉమా ముకుంద సంగీత పర్యవేక్షణలో సభ్యులు ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి. ఈ సందర్భంగా 108 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు. ఈ కార్య క్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ, పీఠం సెంట్రల్ కమిటీ సభ్యులు, ఎన్ టివి వర్మ, ఎవివి సత్యనారాయణ, పింగళి ఆనంద్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే విజేతలను ఘనంగా సత్కరించిన

## ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట, జూలై 29 ప్రజా సీమ ప్రతినిధి:**

జగ్గయ్యపేట పట్టణంలోని వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో విశిష్ట విజయాలు సాధించడం నియోజకవర్గానికి గర్వకారణమని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారుజగ్గయ్యపేట పట్టణంలోని వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, మెడల్స్ అందించి అభినందించారు. ఇటీవల మైసూరులోని చాముండి విహార్ ఇండోర్ స్టేడియంలో జూలై 25, 26 తేదీల్లో నిర్వహించిన 29వ ఆల్ ఇండియా షిటోర్యో కరాటే-డో ఛాంపియన్‌షిప్‌లో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన ఎ. దైనిక, పీ. జితేంద్ర జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, సెప్టెంబర్ 22 నుంచి 27 వరకు జపాన్‌లో జరగనున్న 11వ ఇంటర్నేషనల్ షిటోర్యో కరాటే-డో ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపిక కావడం పట్ల ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారుఅదేవిధంగా టి. లోహిత జాతీయ స్థాయిలో తృతీయ స్థానం సాధించడం, పీ. అభిక్ష్ జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయాలు జగ్గయ్యపేటతో పాటు ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. జపాన్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీల్లో కూడా ఈ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి భారతదేశానికి మరిన్ని విజయాలు, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. విద్యార్థుల విజయం వెనుక కృషి చేసిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ ఎరుగురాల పూజను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మంది అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# మానవత్వానికి నిదర్శనం

**గుర్తు తెలియని యాచకుడికి అంతిమ వీడ్కోలు**

**ప్రొద్దుటూరు జూలై 29 ప్రజా సీమ:**

స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని యాచకుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అశోక్ కుమార్, సతీష్ , రసూల్, గౌస్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.



82972 53484, 9182244150.

# అందరికీ అందుబాటులో మిత్ర హోమియో హాస్పిటల్

## కామనూరు శ్రీనివాసులురెడ్డి

**కడప జూలై 29 ప్రజా సీమ:**

గత కొన్ని సంవత్సరాలుగా కడప నగరంలోని విజయ టవర్ క్లాక్ ఎదురుగా ప్రజల విశ్వాసంతో, ఆదరాభిమానాలతో వైద్య సేవలు అందిస్తున్న 'మిత్ర హోమియో హాస్పిటల్' మరియు 'మిత్ర యోగా సెంటర్' లను మరింత విస్తృతమైన, సౌకర్యవంతమైన వాతావరణంలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది.ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మారుతీ నగర్‌లోని ప్రెస్ క్లబ్ లైన్, ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ నూతన ప్రాంగణాన్ని ప్రముఖులు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మిత్ర హోమియో హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటులో ఉండేలా అందిస్తుండటం అభినందనీయమన్నారు.హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ వేడుకకు విచ్చేసిన ఆత్మీయులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సుభాష్, ఏపీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి తదితర ప్రముఖులు, పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# తాళ్ళపాక పాఠశాలకు పది ఫ్యాన్లు విరాళం

## ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి నాయకులు తోట శ్రీనివాస ధీరజ్ అందజేత

రాజంపేట,(ప్రజా సీమ)

తాళ్లపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్యాన్ల కొరత ఉందని పాఠశాల యాజమాన్యం వారు ప్రముఖ న్యాయవాది మరియు బిజెపి నాయకులు తోట శ్రీనివాస ధీరజ్ దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే, ధీరజ్ స్పందించి బుధవారం తాళ్లపాక గ్రామంలోని పాఠశాల నందు యాజమాన్యం వారికి పది ఫ్యాన్లను విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు నాగేశ్వర రాజు , వ్యాపారవేత్త రాకేష్, బిజెపి యువ నాయకులు శ్యామనబోయిన వెంకటేశ్వర, భూపతి మల్లికార్జున రాజు, ప్రభాకర్ రాయల్, సన్నీ, కొమ్మినేని వెంకట కిశోర్ రాయల్ పాల్గొన్నారు



# బంజారా అసోసియేషన్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మంజుల నియామకం

## - శుభాకాంక్షలు తెలిపిన బంజారా ప్రముఖులు

మదనపల్లె (ప్రజా సీమ)

: ఏపీ బంజారా అసోసియేషన్ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కొర్ర మంజుల నియమితులయ్యారు.ఈ మేరకు బుధవారం జాతీయ అధ్యక్షులు నాగేంద్ర నాయక్ చౌహన్,రాష్ట్ర అధ్యక్షులు వేణు నాయక్ ఆమెకు మదనపల్లెలో నియామక పత్రం అందజేశారు.అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా బంజారా తండాలలో నివసిస్తున్న వారి సంక్షేమం,హక్కుల కోసం పోరాడాలని కొర్ర మంజులకి సూచించారు.అంతేకాకుండా బంజారా తండాలలో పర్యటించి బంజారా మహిళల యొక్క సమస్యల,వారి యొక్క హక్కులపైన రాజీలేని విధంగా పోరాటానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.నియామక పత్రం అందుకున్న కొర్ర మంజుల మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన ఏపీ బంజారా అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు నాగేంద్ర నాయక్ చౌహాన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు.నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా బంజారా తండాలలో పర్యటించి మహిళల సమస్యలు,బంజారా ప్రజల యొక్క సమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ బంజారా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేణునాయక్,రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్,రాజశేఖర్ నాయక్,బాలాజీ నాయక్,బంజారా నాయకులు పాల్గొన్నారు.



# డీఎస్సీపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

## మెగా డీఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధమా

## వైసీపీ కి అబ్బూరి చంద్రబాబు నాయుడు సవాల్

పీలేరు, ప్రజా సీమ :

మెగా డీఎస్సీ నియామకాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని టీ ఏన్ ఏస్ ఏఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి అబ్బూరి చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు బుధవారం పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీ ఏన్ ఏస్ ఏఫ్, తెలుగు యువత విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్బూరి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, 2019 నుంచి 2024 వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం కూడా భర్తీ చేయలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిందని పేర్కొన్నారు.మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, దానిపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మెగా డీఎస్సీ అంశంపై బహిరంగ చర్చకు రావాలని వైసీపీ నాయకులకు ఆయన సవాల్ విసిరారు.నిరుద్యోగ యువతను తప్పుదారి పట్టించేలా అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, అలాంటి ప్రచారాలను విద్యార్థులు, యువత తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో తెలుగు యువత నాయకులు క్రాంతి కుమార్, పీలేరు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల జీవన్ కుమార్, టీ ఏన్ ఏస్ ఏఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి ముబారక్, జిల్లా కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, మద్దిపట్ల మునిరత్నం, దండు ప్రవీణ్, తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, మద్దిపట్ల సాంబశివ తదితరులు పాల్గొన్నారు




# నవ సమాజ నిర్మాతలు గురువులు






## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,బీజేపీ నేత చల్లపల్లె స్పష్టం

## - విజయభారతి పాఠశాలలో వేడుకగా సాగిన గురుపౌర్ణమి

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీ,విజయభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ నందు ప్రిన్సిపల్ నిశ్చిత సేతు ఆద్వర్యంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషాతోపాటు పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,బిజేపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,బిజెపి జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర రెడ్డి,వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,షంషీర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూతల్లిదండ్రులు గురువులను ఎన్నడూ గౌరవించాలని,తమ పిల్లల గురించి తల్లి ఎన్నడూ గొప్పగా చెప్పుకుంటారని,దానికి తగ్గట్టుగా విద్యార్థులు కూడా తల్లిదండ్రుల పట్ల అదే గౌరవంతో తోటి మనుషుల పట్ల ప్రేమగా ఉంటూ ఒకరికొకరు సహాయం అందించాలన్నారు.పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు విద్యార్థుల పట్ల చూపుతున్న ఆదరణ ప్రేమ వెలకట్టలేనిదని,విద్యతో పాటూ విలువలను పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందిస్తూ పాఠశాల నడపడం గొప్పతనమని కీర్తించారు.విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి వృద్దిలోకి రావాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పాఠశాల ఎన్నికల్లో గెలచిన విద్యార్థులు రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి సమాజానికి దోహదపడాలని కోరారు.ప్రిన్సిపల్ నిశ్చిత సేతు మాట్లాడుతూ జీవితం మొత్తం గురువులతో ముడిపడి ఉంటుందని పుట్టగానే తల్లిదండ్రుల రూపంలో,ఉద్యోగాల్లో స్థిరపడేదాకా పాఠశాల ,కళాశాల ,యూనివర్సిటీ స్థాయిల్లో మనకు జీవితాంతం గురువులు తోడుగా ఉంటారన్నారు.గురు పౌర్ణమిని వేద వ్యాసుడు,మహా శివుడు సప్తరుషులకు జ్ఞానం పంచిన రోజున జరుపుకుంటున్నామని,ప్రతి రోజు తల్లిదండ్రులు,గురువుల ఆశీస్సులు తీసుకునే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు.అనంతరం తామంతా గొప్ప గురువుగా భావించే డాక్టర్ ఎన్.సేతు దంపతులకు పాఠశాల సిబ్బంది దుశ్శాలువ కప్పి గజమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే దౌర్జన్యం చేస్తున్నాడు

## - అడపాల సురేంద్ర బాబు మా కుటుంబాన్ని వేధిస్తున్నాడు

## - జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలి

## - పసుపులేటి రమాపతి కుటుంబ సభ్యుల ఆవేదన

మదనపల్లె (ప్రజా సీమ) :

చట్టాన్ని కాపాడాల్సిన వ్యక్తే అతిక్రమించి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని శ్రీసత్యసాయి జిల్లా,తనకల్లు మండలం ,సింగిరివాండ్లపల్లికి చెందిన పసుపులేటి రమాపతి ఆరోపించారు.బుధవారం ది మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లి పి.మంగమ్మ,సోదరి రమణమ్మ,భార్య రాధతో కలిసి పాల్గొని తన కుటుంబానికి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు.ఈ సందర్భంగా రమాపతి మాట్లాడుతూ సింగిరివాండ్లపల్లిలో మాకు ఐదు ఎకరాల పొలం ఉందని,తనకు 100 శాతం వికలత్వం ఉందని వాల్మీకిపురం గ్రంథాలయ శాఖ అధికారిగా పనిచేస్తున్నానని,తన సోదరి రమణమ్మ సైతం వికలాంగు రాలేనని ఆమె ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్నారని ,పొలాన్ని అమ్మ చూసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు.మా గ్రామానికే చెందిన అడపాల సురేంద్రబాబు అనే అడ్వకేట్ మా పొలంపై కన్నేసి,ఆయన చెప్పిన ధరకు మా పొలాన్ని విక్రయించాలని కోరగా,దానికి మేము అంగీకరించకపోగా నా తల్లిపై ఒకసారి దాడి చేశాడని ఆరోపించారు.ఆయన ఆగడాలు




భరించలేక మేం పోలీసులను ఆశ్రయించామని అక్కడా న్యాయం జరుగకపోగా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.నేను,నా సోదరి 100 శాతం వైకల్యం బాధపడుతున్నామని,తాను న్యాయవాదినని చట్టం నా చేతిలో ఉందని విర్రవీగుతున్న సురేంద్రబాబు నుండి మాకుటుంబానికి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని వేడుకున్నారు.సురేంద్ర బాబులాంటి నేర ప్రవృత్తి కలిగిన వారిని బార్ కౌన్సిల్ నుండి తొలగించాలని ,కౌన్సిల్ అధ్యక్ష,కార్యదర్శులకు సైతం వినతిపత్రం అందజేశామన్నారు.వారు తొలుత దీనిపై చర్యలు తీసుకుంటామని,ప్రస్తుతం స్పందించడం లేదన్నారు.కావున జిల్లా ఎస్పీ తక్షణం స్పందించి సురేంద్ర బాబు నేపథ్యంపై విచారణ జరిపి,సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయమై త్వరలోనే జడ్జిని కలిసి సురేంద్రబాబు వ్యవహార శైలిని వివరిస్తామని,మాకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# వైకాపా యువనేత అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి





## - హాజరైన వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్

## - భక్తులు,ప్రజలకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ

మదనపల్లె (ప్రజా సీమ)

గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మదనపల్లె మండలం,కొళ్లబైలు పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో వెలసిన శ్రీషిరిడీ సాయిబాబా దేవాలయంలో వైసీసీ మదనపల్లె మండల పబ్లిసిటీ విభాగం అధ్యక్షులు,కోళ్లబైలు-1 ఇంచార్జి అనిల్ కుమార్ రెడ్డి ఆధ్యర్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ ఎస్.నిస్సార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా స్థానిక నాయకులు అనిల్ కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఆయన ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా సాయిబాబా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని,రాష్ట్రంలో శాంతి,సామరస్యం నెలకొనాలని ప్రార్థించారు.అలాగే రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని,యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభించాలని ,ప్రజలందరికీ సౌభాగ్యం చేకూరాలని ఆకాంక్షించారు.గురుపౌర్ణమి భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం కల్పించిన పవిత్రమైన పండుగ అని అన్నారు.సమాజానికి మార్గనిర్దేశం చేసే గురువులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.శ్రీసాయిబాబా బోధించిన ప్రేమ,సేవ, సహనం, మానవత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు.అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులను కలిసి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి,ఆలయ నిర్వాహకులను అభినందించారు. అనంతరం ఆలయ కమిటీతో కలిసి భక్తులకి అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుగొండ మద్దిరెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,ఆలయ ఫౌండర్ ఎం.శ్రీనివాసులు,చైర్మన్ రాజా,కమిటీ సభ్యులు ఎం.రఘునాథ, జైరాం,శివకృష్ణ,పెద్దయ్య,జయరెడ్డి,జి.రాజ, కృష్ణారెడ్డి నాయకులు శీలం రమేశ్,ఈశ్వర్ నాయక్,బయ్యారెడ్డి,ఎన్.నవాజ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,బొమ్మిశెట్టి మధు,చరణ్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం

రాజంపేట (ప్రజా సీమ):

రాజంపేట మున్సిపాలిటీ నందు బుధవారం డోర్ టు డోర్ కార్యక్రమం బలిజపల్లి నల్లపురెడ్డిపల్లి మరియు సాతపల్లి నందు 162,163,166 బూతుల నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి వారికి టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి వివరించి వారికి అన్ని అందుతున్నాయా లేదా అని వివరంగా తెలుసుకొని వారి సమస్యలు ఏవైనా ఉంటే తెలుపవలసిందిగా కోరారు. ఆ సమస్యను నాయకులు తగిన ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం నందు రాజంపేట టిడిపి నాయకులు డాక్టర్ నవీన్ కుమార్, లీగల్ చదివి అధ్యక్షులు లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జి రెడ్డయ్య నాయుడు, సీనియర్ నాయకులు చంద్రమౌళి, చంద్ర నాయుడు,కేశవ, సునీల్ తదితరులు పాల్గొనడం జరిగినది.



ప్రజాసీమ

# రేపు ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ





**- ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు తప్పనిసరిగా పరిశీలించాలి**

**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమీక్ష**

**మదనపల్లె (ప్రజా సీమ)**

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో,రాజకీయ పార్టీల సహకారంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.ఓటరు జాబితా సవరణలో భాగంగా ఇంటింటి సర్వే,కుటుంబ సభ్యుల వివరాల ధృవీకరణ,ప్రజలతో ప్రత్యక్ష సమావేశాలు తదితర అన్ని దశల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు.ఇందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో జులై 24 నాటికి 12,32,439 మంది ఓటర్ల వివరాల ధృవీకరణ పూర్తి చేసినట్లు వెల్లడించారు.కుటుంబ సభ్యుల వివరాల మ్యాపింగ్‌లో 10,83,736 మంది ఓటర్ల వివరాలను ధృవీకరించి 85.06 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు.ఇంకా మ్యాపింగ్ జరగని 35,458 మంది ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి ధృవీకరించినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మరణించిన వారు,శాశ్వతంగా వలస వెళ్లిన వారు,గైర్హాజరైన వారు,డూప్లికేట్ నమోదులు తదితర కారణాల ఆధారంగా 1,48,703 (12.07శాతం) మంది ఓటర్ల పేర్లను తొలగింపునకు ప్రతిపాదించినట్లు తెలిపారు. మరణించిన ఓటర్లు 48,149,శాశ్వతంగా వలస వెళ్లిన/లభ్యం కాని ఓటర్లు 37,909,గైర్హాజరు ఓటర్లు 35,397,డూప్లికేట్ నమోదులు 26,994,ఇతర కారణాలు 254 మందిని తొలగించినట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, మరణాలు ,డూప్లికేట్ నమోదులు తదితర అంశాలపై చర్చించి,సమావేశాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల 31వ తేదీన ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 31 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించి,సెప్టెంబర్ 28 నాటికి వాటి పరిష్కార ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఓటరు ముసాయిదా జాబితాను పరిశీలించి,పేరు పొరపాటున తొలగించబడినా లేదా వివరాల్లో లోపాలు ఉన్నా వెంటనే క్లెయిమ్ దాఖలు చేయాలని సూచించారు.అలాగే మరణించిన వారు లేదా అర్హత లేని వారి పేర్లు జాబితాలో కొనసాగుతున్నట్లయితే సంబంధిత అభ్యంతరాలను నమోదు చేయాలని కోరారు.ముసాయిదా ఓటరు జాబితా పీడీఎఫ్ ప్రతులను రాజకీయ పార్టీలకు అందజేయడంతో పాటు అవసరమైన అన్ని వివరాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.ఓటర్ల సంఖ్య పెరిగిన ప్రాంతాల్లో 90 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో డీఆర్‌ఓ వెంకటేశు,కెఆర్ఆర్సీ ఎస్‌డీసీ చంద్రశేఖర్ రెడ్డి,మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, సంబంధిత తహసీల్దార్లు,ఎన్నికల విభాగం అధికారులు,వివిధ జాతీయ,రాష్ట్ర గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యాసమహర్షి జయంతిని అధికారకంగా నిర్వహించాలి

**- అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షులు మడితం రమణ**

**మదనపల్లె (ప్రజా సీమ)**

గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఆధ్యాత్మిక వాతావరణంలో వేద వ్యాసమహర్షి జయంతిని అన్నమయ్య జిల్లా బెస్త సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడితం రమణ ఘనంగా నిర్వహించారు.బుధవారం మదనపల్లె మండలం,దక్షిణ శిరిడి సాయిబాబా ఆలయంలో వేదవ్యాస మహర్షి జయంతి సందర్భంగా మత్స్య కారులు,భక్తులతో కలసి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఆలయ పూజారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా భక్తులకు వ్యాస మహర్షి చిత్ర పటాలను బహుకరించి చరిత్రను తెలియజేశారు.ఈ సందర్భంగా మడితం రమణ మాట్లాడుతూ మత్స్యకారులు వేదవ్యాస మహర్షి జయంతిని పండుగల జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వ్యాసమహర్షి జయంతిని అధికారకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.నేడు జరుపుకొనేది గురు పౌర్ణిమి కాదని,వేద వ్యాస మహర్షి పౌర్ణిమి అన్నారు.భారతీయ సంస్కృతి,సనాతన ధర్మ పరిరక్షణకు విశేష కృషి చేసిన మహర్షి వేదవ్యాస జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.వేదాలను విభజించి,మహాభారతం రచించిన వేదవ్యాసులు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయ విధానంలో అత్యున్నత స్థానం పొందారని ఆయన వెల్లడించారు.



# జూలై 31న మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో భాను ప్రసాద్**

**కలకడ (ప్రజా సీమ) :**



కలకడ మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 31వ తేదీ (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు కలకడ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించ నున్నట్లు కలకడ మండల ఎంపీడీవో భాను ప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షుల ఆదేశాల మేరకు నిర్వహించే ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షులు అధ్యక్షత వహించనున్నారు. నమావేశంలో మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.ఈ సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై సమావేశ విశేషాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు అందరూ నిర్ణీత సమయానికి హాజరై సమావేశాన్ని సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

# పెన్షనర్స్ సంక్షేమానికి నకారా విశేష కృషి





**- పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,మదనపల్లె యూనిట్ నందు పెన్షనర్స్ పితామహుడు ధరమ్ స్వరూప్ నకార 17వ వర్ధంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బివి రమణ,జనరల్ సెక్రెటరి డాక్టర్ ఎన్.ముని గోపాలకృష్ణ,గౌరవ అధ్యక్షులు రెడ్డెప్ప,కోశాధికారి పిసీ తిమ్మయ్య ,అసోసియేట్ ప్రెసిడెంట్లు సి.ఆర్ శ్రీనివాసులు,రాజన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్మోహన్,మహిళా ప్రతినిధి సరస్వతమ్మ,సెక్రటరీ జయలక్ష్మి,ఈసీ మెంబర్ ధనలక్ష్మి,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశవరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మురళి,నారా వెంకటరమణ నాయుడు,ద్వారకనాథ రెడ్డి, టిఎస్ఏ కృష్ణమూర్తి,సురభి హేమలత,వైస్ ప్రెసిడెంట్ సుబ్బరాజు ,గురుప్రసాద్ తదితరులు హాజరయ్యారు.ఇందులో భాగంగా అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నకారాకు నివాళులర్పిస్తూ ఆయన చొరవతోనే నేడు దేశవ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ తీసుకుంటూ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ 2009 సంవత్సరం జులై 29న న్యూ ఢిల్లీలో నకారా స్వర్గస్తులయ్యారు.1982వ సంవత్సరం డిసెంబర్ 17లో నకారా సుప్రీం కోర్టులో పెన్షనర్ హక్కుల కోసం రిట్ పిటిషన్ వేశారు.దాని ఫలితంగా అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్ర చూడ్ తోపాటు ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం చారిత్రా త్మకమైన తీర్పును ప్రకటించారు.దాని ప్రకారం పెన్షన్ ఉద్యోగికి ప్రాథమిక హక్కు,పెన్షన్ అనేది పదవీ విరమణ అనంతరం వృద్ధాప్య జీవితాన్ని స్వతంత్రంగా ప్రశాంతంగా జీవించడానికి చెల్లింపుగా పరిగణించాలి.పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చిన బిక్ష కాదు అది పెన్షనర్స్ యొక్క హక్కుఅని,ప్రతి ఏటా డిసెంబర్ 17వ తేదీన ఆల్ ఇండియా పెన్షనర్స్ దినోత్సవంగా ప్రకటించారు.నకారాను గౌరవంగా పెన్షనర్స్ పితామహుడని పిలవబడ్డారు.అలాగే గౌరవాధ్యక్షులు రెడ్డప్ప,కోశాధికారి తిమ్మయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్లు సి.ఆర్ శ్రీనివాసులు, రాజన్న,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కేశవరెడ్డి,మహిళా ప్రతినిధి సరస్వతి,రాష్ట్ర రచయితల సంఘం ఉపాధ్యక్షులు టి.ఎస్.ఏ కృష్ణమూర్తిలు పెన్షనర్స్ పితామహుడు ధరమ్ స్వరూప్ నకారకి నివాళులర్పించారు.ఆగష్ట్ నెల నుండి పెన్షనర్స్ సమావేశం ప్రతి నెల మూడవ అదివారము జరుపుకునేలా సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.ఆగస్టు 16వ తేదీన తదుపరి సమావేశం జరుగుతుందని అధ్యక్షులు బివి రమణ,జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణలు తెలిపారు.

# రాజంపేట లో జోరుగా ఇంటింటికి తెలుగుదేశం

**రాజంపేట(ప్రజా సీమ)**

రాజంపేట లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది.ఇంటింటికీ తెలుగుదేశం 3 వ రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజంపేట పట్టణం లోని సాతపల్లి అరుంధతివాడ,బలిజపల్లి,నారపురడ్డి పల్లె తదితర ప్రాంతాలలో పర్యటించి కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నేతృత్వం లో ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి కరపత్రాలు పంపిణీ చేస్తూ చక్కగా వివరించడం జరిగిందని పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు క్లస్టర్ ఇంచార్జి రెడ్డయ నాయుడు. కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్ర మౌళి.ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ నవీన్ కుమార్. వార్డు ప్రెసిడెంట్ పెనిగలపాటి చంద్ర నాయుడు .జడ శివ.మధు.సునీల్.సిసింద్రీ. శ్రీను.. బాలాజీ..కేశవ..సుబ్రమణ్యం పాల్గొని ఉప ముఖ్య మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్.మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రజలకు చేస్తున్న సేవలు గురించి వివరించారు..





# 98 ఏళ్లుగా నిస్వార్థ సేవలే లక్ష్యం

## రెడ్ క్రాస్ సేవలకు ప్రశంసలు






**-రూ.7.50 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి సిద్ధం**

**-వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు**

**-ప్రజలకు మరింత మెరుగైన వైద్య, సేవా సౌకర్యాలే లక్ష్యం**

**-రెడ్ క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**కాకినాడజిల్లా(ప్రజా సీమ )**

సమాజ సేవ, నిస్వార్థ భావనతో గత 98 ఏళ్లుగా సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య, సేవా సౌకర్యాలు అందించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షుడు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. రూ.7.50 కోట్ల వ్యయంతో నిర్మించిన రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 2025--26 వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్, కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి. రామారావు 2025--26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలు, సాధించిన విజయాలు, భవిష్యత్తు కార్యాచరణను సభ్యులకు వివరించారు.సమావేశంలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తరించడం, ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేయడం, క్యాన్సర్ చికిత్సతో పాటు మహిళల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయడం వంటి అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు

# డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**పీలేరు (ప్రజాసీమ) :**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి బుధవారం బండ్లవంక తదితర ప్రాంతాల్లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజలను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పురం రామమూర్తి పేర్కొన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 'తల్లికి వందనం' వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.ఈ పథకాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఖాదర్ హుస్సేన్, ఆంజనేయులు, సురేష్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



# గొల్లప్రోలులో ఘనంగా గురుపూజోత్సవం

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మెయిన్ రోడ్డులోని సాయిబాబా ఆలయంలో బుధవారం గురుపూజోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు,జనసేన నాయకులు మొగలి బాబ్జి జ్యోతుల భీముడు ప్రజాప్రతినిధులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భజన బృందం నిర్వహించిన భజనలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి.గురుపూజోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ కీర్తి వెంకటరమణ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు అనంతరం కొన్ని రామాలయలలో జరిగింది మహిళలు భజన కీర్తనలతో భక్తుల్ని మైమరిపించారు





# వన్యప్రాణులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

## - ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె.సైదులు సూచనలు

## - మహిళా డిగ్రీ కళాశాలలో పులుల సంరక్షణపై అవగాహన

**మదనపల్లె (ప్రజా సీమ)**

: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పులి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జంతుశాస్త్ర విభాగం మరియు జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో అటవీ శాఖ సహకారంతో పులుల సంరక్షణ,అటవీ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.కె.సైదులు మాట్లాడుతూ పులులు అడవులకు సంరక్షకులని,వాటి మనుగడను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.జీవ వైవిధ్య పరిరక్షణకు,ఆహార గొలుసు సమతుల్యతను నిలబెట్టడానికి పులుల పాత్ర అత్యంత కీలకమని వివరించారు.అలాగే వన్యప్రాణులకు హాని కలిగించే వారిపై అటవీ శాఖ చట్టాలు అత్యంత కఠినంగా అమలులో ఉంటాయని తెలిపారు.జంతుశాస్త్ర అధ్యాపకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ పులుల సంరక్షణ ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చని,ప్రతి విద్యార్థి ప్రకృతి పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శివరంజని,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సుధాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పులుల సంరక్షణ,అటవీ చట్టాలపై అవగాహన కల్పించారు.పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వై.వనజ,అధ్యాపకులు మోహనవల్లి,లలిత,విష్ణుప్రియ, రాజశేఖర్,సుబ్బరాయుడు,రేఖ పాల్గొన్నారు.




# జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు (ఆగష్టు 15) నిర్వహించాలి





## కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంథిర ప్రసాద్ ఆదేశాలు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, జాతీయ స్ఫూర్తి ఉట్టిపడేలా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంథిర ప్రసాద్ అధికారులకు పిలుపు నిచ్చారు. కలెక్టరేట్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ సన్నద్ధతపై మంగళవారం సమావేశం నిర్వహించి సమీక్షించారు. వేదిక ఏర్పాట్లు, వేదిక అలంకరణ, పోలీస్ పెరేడ్, ప్రసంగం, శకటాలు, స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేయ నున్నారని అందుకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలన్నారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసుల కవాతు, గౌరవ వందనం స్వీకరణకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యక్రమంలో పాల్గొంటున్నందున అందుకు తగిన విధంగా పోలీసు శాఖ బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ పతాకా విష్కరణ, పరేడ్, గౌరవ వందనం కార్యక్రమాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలి అన్నారు. పోలీసుశాఖ నిర్వహించే పెరేడ్ కు సంబంధించి ఎన్.సి.సి. విద్యార్థులు కూడా ముందస్తుగా పెరేడ్లో శిక్షణ పొందాలన్నారు. జాతీయ స్ఫూర్తి ఒట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణను చేపట్టాలని విద్యాశాఖను ఆదేశించారు. విఐపీలు, వివిఐపీలకు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను అందజేయుట, ప్రతి శాఖ నుంచి ఉత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలకు సంబంధించిన అవార్డు జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ రెండు వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ వాహనాలను కూడా అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. జిల్లా ప్రగతికి సంబంధించిన ప్రసంగ పాఠం సిద్ధం చేయాలని, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టంను పక్కాగా ఏర్పాటు చేయాలని సమాచార శాఖను ఆదేశించారు. జిల్లాలో దేవాలయాల చరిత్రను తెలుపుతూ దేవదాయశాఖ శకటాన్ని రూపొందించాలి అన్నారు. అదేవిధంగా ఆరు శాఖలు అభివృద్ధి సంక్షేమ పథకాలతో స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య, విద్యా, ఇతర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణపై చేపడుతున్న ఆపరేషన్స్ పై అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించాలి అన్నారు. నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని ఏపీఈపీడిసీఎల్ శాఖను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే వీఐపీలు, ప్రజలు, విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, విశిష్ట అతిథులు, అధికారులు, ప్రజలకు గ్యాలరీలు వారీగా తగిన సీటింగ్ ఏర్పాట్లు చేయాలి అన్నారు.ఆ రోజున కాకినాడ పట్టణంలో ట్రాఫిక్ మళ్ళింపునకు సంబంధించిన విషయాలను ముందుగా తెలిపాలి అన్నారు. వర్షం వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి.తిప్పేనాయక్, ఆర్డీవో ఎస్.మల్లిబాబు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో క్వాంటం ఎడ్యుకేషన్‌పై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమం





## - హాజరైన క్యూఐఎస్ఈ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.జి.ఎం ఎస్.ఎస్.వి ఫణీంద్ర

**మదనపల్లె (ప్రజా సీమ)**

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగం,మిట్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ కమిషనరేట్ సహకారంతో బుధవారం క్వాంటం ఎడ్యుకేషన్ అంశంపై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లోని క్వాంటం అండ్ ఏఐ ఎకోసిస్టమ్స్,క్వాంటం ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టెమ్ ఎడ్యుకేషన్ (క్యూఐఎస్ఈ) ప్రైవేట్ లిమిటెడ్ హెడ్ ఎం.జి.ఎం ఎస్.ఎస్.వి.ఫణీంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం ప్రస్తుతం కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్,రోబోటిక్స్,సైబర్ సెక్యూరిటీ,సెమీకండక్టర్స్ వంటి సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికత కంప్యూటింగ్ రంగానికే పరిమితం కాకుండా వైద్యం,రక్షణ ,అంతరిక్ష పరిశోధన వాతావరణ ంచనాలు,బ్యాంకింగ్ ,కమ్యూనికేషన్,సైబర్ భద్రత తదితర రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తోందని తెలిపారు.భారత ప్రభుత్వం నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా ఈ రంగంలో పరిశోధన,నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యాన్ని వేగవంతం చేస్తోందన్నారు.విద్యార్థులు మార్కులతోపాటు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యంగా క్వాంటం ప్రోగ్రామింగ్, క్వాంటం అల్గోరిథమ్స్, క్వాంటం కమ్యూనికేషన్,క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి ఆధునిక అంశాలపై అవగాహన పెంపొందిం చుకోవాలని పేర్కొన్నారు.భవిష్యత్తులో ప్రపంచస్థాయి కంపెనీలు,పరిశోధనా సంస్థలు,స్టార్టప్‌లలో క్వాంటం టెక్నాలజీపై నైపుణ్యం కలిగిన విద్యార్థులకు ఉన్నతస్థాయి ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు.ఉన్నత విద్యాసంస్థలు పరిశ్రమలతో కలిసి క్వాంటం కంప్యూటింగ్‌పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు,వర్క్‌షాప్‌లు,పరిశోధనా కేంద్రాలు,సర్టిఫికేషన్ కోర్సులను నిర్వహించడం ద్వారా విద్యార్థులను ప్రపంచస్థాయి సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దవచ్చని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్,కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ శ్రీధర్,డాక్టర్ నందకుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి.

## పీడీఓలకు ఎంపీడీవో జయశ్రీ సూచనలు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు అందుతున్న సేవలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందించే లక్ష్యంతో పుల్లంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అన్ని పెన్షన్ పంపిణీ అధికారులు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్స్. వెల్ఫేర్ అసిస్టెంట్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం సేవలపై లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్ ద్వారా ఫీడ్‌బ్యాక్ కాల్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కాల్స్ గురించి పెన్షన్ లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించి, అడిగే ప్రశ్నలకు సరైన విధంగా స్పందించేలా పీడీఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ఐవీఆర్ఎస్ కాల్‌లో పెన్షన్ పథకం పట్ల సంతృప్తి, ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దే పెన్షన్ అందుతున్నదా, ప్రభుత్వ సేవలపై అభిప్రాయం వంటి మూడు ప్రధాన ప్రశ్నలు అడుగుతారని పేర్కొన్నారు. సేవల పట్ల సంతృప్తిగా ఉన్న లబ్ధిదారులు "1" నొక్కి తమ అభిప్రాయాన్ని నమోదు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి పెన్షన్ లబ్ధిదారుడి మొబైల్ నంబర్‌ను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, పెన్షన్ డేటాబేస్‌లో సరైన మొబైల్ నంబర్లను నమోదు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుడికి వ్యక్తిగత మొబైల్ నంబర్ లేని పక్షంలో, తగిన ధృవీకరణ అనంతరం కుటుంబంలోని సమీప సభ్యుడి మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలని సూచించారు. ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం, సానుకూల అభిప్రాయం మరింత పెంపొందేలా ప్రతి పెన్షన్ పంపిణీ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.



ప్రజాసీమ

# తెలుగు సాహిత్య లోకానికి దిశానిర్దేశం చేసిన మహాకవి డా. సి. నారాయణరెడ్డి

**ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు**

**ప్రొద్దుటూరు,ప్రజా సీమ :**

ప్రముఖ కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక శ్రీరాములపేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, డాక్టర్ సి. నారాయణరెడ్డి తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన మహాకవి అని కొనియాడారు. తన సాహిత్య ప్రస్థానంతో తెలుగు భాషకు అపూర్వమైన కీర్తిని తీసుకొచ్చారని, "విశ్వంభర" మహాకావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం అందుకోవడం తెలుగు జాతికి గర్వకారణమని పేర్కొన్నారు.ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, అక్షరాలకు ఆత్మను, భావాలకు భాషను అందించి తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత సాహితీవేత్త డాక్టర్ సి. నారాయణరెడ్డి అని అన్నారు. ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు.ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వేలాది సినీ గీతాలకు చిరస్థాయిగా నిలిచే పదాలను అందించిన గేయకవి, తెలుగు గజల్‌కు సరికొత్త గుర్తింపును తీసుకొచ్చిన సాహితీవేత్త, గొప్ప అధ్యాపకుడు, పరిశోధకుడు, రాజ్యసభ సభ్యుడిగా డాక్టర్ సి. నారాయణరెడ్డి చేసిన సేవలు



చిరస్మరణీయమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వక్తలు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బాలిశెట్టి కిషోర్, కె.పీ. ఓబులరెడ్డి, వేమనారాయణ, కిరణ్ తదితర సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# స్టేషన్ పేట ఫిషర్మెన్ బాలుర గురుకుల పాఠశాల

**ఆకస్మికంగా తనిఖీ చేసిన తాసిల్దార్ నాగార్జున**

**,ప్రజా సీమ :**

నర్సాపురం స్టేషన్ పేట లో ఫిషర్మెన్ బాలుర గురుకుల పాఠశాల లో ఆకస్మిక తనిఖీ చేసిన నరసాపురం తాసిల్దార్ నాగార్జున ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన విద్యనందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తాసిల్దార్ నాగార్జున అన్నారు తాసిల్దార్ నాగార్జున పాఠశాల ప్రాంగణమంతా తిరుగుతూ తరగతి గదులను, విద్యార్థుల ఆట స్థలాన్ని (స్కూల్ గ్రౌండ్) క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్లాస్ రూమ్‌లకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడుతూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతరం కష్టపడి చదవాలని లక్ష్యసాధన కోసం ఉదాహరణకు రేవు ముత్యాలరాజా ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఆత్మీయంగా తాసిల్దార్ నాగార్జున ముచ్చటించారు. బోధన ఎలా జరుగుతోంది, పాఠాలు సరిగ్గా అర్థమవుతున్నాయా అని అడిగి తెలుసుకోవడంతో పాటు పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన సదుపాయం గురించి తాసిల్దార్ నాగార్జున వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం రోజువారీ భోజనం సక్రమంగా అందుతోందా లేదా అని విద్యార్థులను అడిగారు. భోజనం నాణ్యతగా, రుచిగా ఉండాలని, వంట నిర్వహణలో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. స్కూల్ గ్రౌండ్ ను పరిశీలించారు పాఠశాలలోని బాత్‌రూమ్‌లు, టాయిలెట్లను పరిశీలించిన తాసిల్దార్ నాగార్జున వాటి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల సిబ్బందికి స్పష్టం చేశారు. "పాఠశాలల్లో చదువుతో పాటు విద్యార్థుల, ఆరోగ్యం, పరిశుభ్రత అత్యంత ముఖ్యం అన్నారు. టాయిలెట్లలో నిరంతరం నీటి సదుపాయం ఉండాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని" గురుకుల పాఠశాల





మేనేజ్మెంట్ను ఆదేశించారు. టాయిలెట్ల నిర్వహణలో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన భోజన ఏర్పాటు ఉండాలని ఆదేశాలు జారీ చేశారు తాసిల్దార్ నాగార్జున విద్యార్థులతో పాటు భోజనం చేశారు స్కూల్ రెవెన్యూ సిబ్బంది ఉపాధ్యాయులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయిగా భోగాపురం విమానాశ్రయం: ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

**సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**,ప్రజా సీమ :**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న భోగాపురం,అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం జాతికి అంకితం చేయనున్న సందర్భంగా, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సూచనల మేరకు భోగాపురంనకు జన సమీకరణ కార్యక్రమంలో భాగంగా, పార్టీ అధిష్టానం రాజాం నియోజకవర్గ అబ్జర్వర్ గా, ప్రభుత్వ విప్ , ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజును నియమించింది. ఈ సందర్భంగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో మైలురాయిగా భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నిలవనుందన్నారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ప్రతీ ఒక్కరూ కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజాం నియోజకవర్గం నుంచి ఏడువేల మందికి పైగా భోగాపురం పయనం కానున్నారని, మూడురోజుల పాటు నియోజకవర్గంలో జనసమీకరణ ఏర్పాట్లలో నిమగ్నం కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా,యువత, మహిళలు, విద్యార్థులు, కూటమి నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భోగాపురం విమానాశ్రయం నిర్మిస్తున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త జీ ఎం ఆర్ రాజాం స్థానిక వ్యక్తి కావడం ఇక్కడ ప్రజలకు గర్వకారణం అని కొనియాడారు.




విమానాశ్రం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి, ఉపాధి, పర్యాటకం, వాణిజ్యం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. సుమారు మూడు లక్షల మందితో బహిరంగ సభ నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పది వేల బస్సుల్లో ప్రజలు వస్తారని తెలిపారు. అనంతరం రాజాంలో చేసిన అభివృద్ధిని ప్రశంసిస్తూ , డైనమిక్ లీడర్ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అని ఎమ్మెల్యే అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు, సుమల వెంకట మన్మథరావు, దూబ ధర్మారావు, వల్లూరి గణేష్, ముగడ శ్రీనువాసరావు, మహేష్, శ్రీను, పి సత్యం నాయుడు, అప్పల నాయుడు, చిట్టి, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ విజయదుర్గా దేవి 'శాకాంబరి'

**-గురుపౌర్ణమి పర్వదినాన తరలివచ్చిన భక్త సంద్రం**

**,ప్రజా సీమ :**

ఆషాఢ శుద్ధ పౌర్ణమి ళలాడింది. గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి శాకాంబరి అలంకరణ అత్యంత వైభవంగా జరిగింది.ఉదయం నుంచే ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి పంచామృతాలు, నారికేళ జలాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. నూతన వస్త్రాలు సమర్పించి, వివిధ ఆకుపచ్చని కూరగాయలు, పండ్లతో అమ్మవారి రూపం భక్తులకు దివ్యదర్శనంగా నిలిచింది. అనంతరం నసాగాయి.గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారి దర్శనానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అవర్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త బంగారు లక్ష్మి పర్యవేక్షించారు. ఆలయ ప్రతినిధులు బంగారు ప్రకాష్, తెంటు మాధవి, భరణ్, కౌషిక్, కార్తికేయ తదితరులు పాల్గొని భక్తులకు సేవలు అందించారు.శాకాంబరి దేవి దర్శనంతో భక్తుల మనసులు పులకించి, ఆలయ



ప్రాంగణం మొత్తం భక్తి భావంతో నిండిపోయింది.

# టీడీపీలో వెల్లువెరసిన ఐక్యతారాగం

**అంతా ఒకే తాటిపై టీడీపీ నాయకులు**

**చమర్తి చాణిక్య మంత్రం.. గంట పాటు చర్చ**

**సిద్దవటం,(ప్రజా సీమ)**

నిన్న మొన్నటి వరకు వర్గ విభేదాలతో ఉన్న సిద్దవటం మండల టీడీపీ నాయకుల్లో ఐక్యతారాగం వెల్లువెరసింది. సిద్దవటంలో బుధవారం చమర్తి జగన్మోహన్ రాజు మండలంలోని టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని అధికారులను పిలిచి టీడీపీ నాయకులకు సహకరించాలని సూచించారు. చమర్తి వేసిన చాణిక్య మంత్రంతో టీడీపీ నాయకులందరూ ఒకే తాటిపైకి వచ్చి ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోజు నుంచి సిద్దవటం మండలంలో టీడీపీ పార్టీలో వర్గాలు లేవని తాము సమిష్టిగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకు కృషి చేస్తామనే సంకేతాలు ఇచ్చారు.



# ముమ్మిడివరంలో భారీ అగ్నిప్రమాదం

**రూ. 65 లక్షల విలువైన కొబ్బరి కురిడీలు దహనం**

**ముమ్మిడివరం, జూలై 29,ప్రజా సీమ**

ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామంలో బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానిక నాఫెడ్ కొబ్బరికాయ కురిడీ గోడౌన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో గోడౌన్ యజమాని పెద్దిరెడ్డి సత్యనారాయణకు చెందిన సుమారు 2,50,000 కురిడీ కొబ్బరికాయలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రమాద తీవ్రతకు గోడౌన్ మొత్తం మంటల్లో చిక్కుకోగా, సుమారు 65 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. మంటలు వ్యాపించడాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి, వారితో కలిసి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఫైర్ ఇంజన్లతో సంఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేయడంతో సమీప ప్రాంతాలకు ప్రమాదం తప్పింది. ఈ దుర్ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం గానీ, పశు నష్టం గానీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కేవలం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ అగ్నిప్రమాదం సంభవించిందని ముమ్మిడివరం అగ్నిమాపక శాఖ అధికారి ఎస్. నాగేశ్వరరావు అధికారికంగా ధృవీకరించారు.



# గెద్దనాపల్లిలో ఘనంగా 'స్వచ్ఛ పథం'

**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: కాట్రేనికోన ఎంపీడీఓ బి.రాజేశ్వర రావు**

**,ప్రజా సీమ :**

కాట్రేనికోన మండలం గెద్దనాపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం నాడు "స్వచ్ఛ పథం" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కాట్రేనికోన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) బి.రాజేశ్వర రావు నేతృత్వంలో జరిగిన ఈ పారిశుధ్య డ్రైవ్‌లో భాగంగా, గ్రామ ప్రధాన రహదారులకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, పిచ్చిమొక్కలు మరియు చెత్తాచెదారాన్ని సిబ్బంది పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేశ్వర రావు మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, అది మన సంస్కృతిలో భాగం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి పౌరుడు తమ ఇంటితో పాటు పరిసరాల శుభ్రతకు బాధ్యత వహించాలని, తడి-పొడి చెత్తను వేరుచేసి పంచాయతీ వాహనాలకే అందించాలని కోరారు. రానున్న రోజుల్లో గెద్దనాపల్లిని ఆదర్శవంతమైన స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సేవా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎస్. సూర్యనారాయణ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి గౌతమ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆశా కార్యకర్తలు మరియు పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma